ప్రశాంతంగా ముగిసిన టెన్త్, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

● ఈనెల చివరి వారంలో ఇంటర్ సప్లమెంటరీ ఫలితాలు!

హైదరాబాద్, ఆంధ్రప్రభ: టెన్త్, ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈనెల 1 నుంచి 10వ తేదీ వరకు టెన్త్, ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు జరిగాయి. అయితే ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం ఈనెల 13వ తేదీ నుంచి చేపట్టనున్నారు. మొత్తం మూడు విడతల్లో పేపర్లను దిద్దనున్నారు. మొదటి స్పెల్ మ్యూల్యాంకనం ఈనెల 13న, 16న రెండవ స్పెల్, 18న మూడో స్పెల్ చేపట్టనున్నారు. ఆతర్వాత ఆన్‌లైన్‌లో పేపర్ల అప్‌లోడింగ్, స్క్రూటినీ పక్రియను పూర్తి చేసి ఈనెల చివరి వారంలో లేదా వచ్చే నెల మొదటి వారంలో ఫలితాలను వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పదో తరగతి ఫలితాలు కూడా ఇంటర్ ఫలితాలకు ఒకట్రెండు రోజుల గ్యాప్‌తో వెలువరించే వీలుంది. ఇప్పటి వరకు జరిగిన టెన్త్, ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలిపారు.

టీం-8 ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాథ జంటలకు పెళ్లిళ్లు

● నూతన వధూవరులను ఆశీర్వదించిన కోలేటి దామోదర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: అనాథ జంట వివాహానికి హాజరైన రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ నూతన వదూవరులను ఆశీర్వదించారు. అనాథ జంటలకు వివాహాలు జరిపిస్తున్నందుకు టీం-8 సోషల్ ట్రస్ట్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గడిచిన ఎనిమిదేళ్లలో ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తుండడాన్ని కొనియాడారు. ఇప్పటి వరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ నాలుగు అనాథ జంటలకు వివాహం జరిపించిందని తెలిపారు.

స్వాతంత్రోద్యమంలో బీజేపీ పాత్ర శూన్యం

● పీసీసీ కార్యదర్శి బండి సుధాకర్‌గౌడ్ విమర్శ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: దేశస్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీ కుటుంబాన్ని గాడ్సే వారసులు ఈడీ కేసుల పేరతో వేధిస్తున్నారని టీ పీసీసీ కార్యదర్శి బండి సుధాకర్‌గౌడ్ విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సోనియా, రాహుల్‌గాంధీలపై ఎన్ని కుట్రలు చేసినా.. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలోనూ అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. బీజేపీ కి చెందిన నాయకులు స్వాతంత్ర్య ఉద్యమంలో ఎన్నడూ పాల్గొనలేదని ఆయన విమర్శించారు.

కేబీఆర్ పార్కు పేరు మార్చండి

● తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షురాలు నీరా కిషోర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: నగరం నడిబొడ్డున ఉన్న కాసు బ్రహ్మ నందరెడ్డి పార్కు (కేబీఆర్) పేరును తెలంగాణ అమరవీరుల పార్కుగా మార్చాలని తెలంగాణ ప్రజాసమితి డిమాండ్ చేసింది. ఈ విషయమై జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ప్రజాసమితి అధ్యక్షురాలు నీరా కిషోర్, నేతలు డా. శంకర్ నారాయణ తదితరులు వినతిపత్రం సమర్పిం చారు. అనంతరం మాట్లా డుతూ... 1969 తెలంగాణ తొలిదశ ఉద్యమంలో 369 విద్యార్థులను కాల్చి చంపమని సీఎంగా ఉన్న బ్రహ్మానంద రెడ్డి ఆదేశించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన ఎనిమిదేళ్ల తర్వాత కూడా నగరంలోని ముఖ్యమైన పార్కుకు కాసు బ్రహ్మానంద రెడ్డి పేరు ఉండడంతో తెలంగాణ అమరవీరుల ఆత్మలు ఘోషిస్తున్నాయన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలంటే కేబీఆర్ పార్కు పేరును తెలంగాణ అమరవీరుల పార్కుగా మార్చాల్సిందేనని స్పష్టం చేశారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరించారు.

ఎంపీ వీడియో ఒరిజినల్ కాదు

● అనంతపురం జిల్లా ఎస్పీ పకీరప్ప వెల్లడి

అనంతపురం, ప్రభ న్యూస్ బ్యూరో: హిందూపురం ఎం.పి గోరంట్ల మాధవ్ ప్రతిష్ట దెబ్బ తీసే విధంగా మార్ఫిం గ్ చేసివీడియోను సోషల్ మీడియాలో గుర్తు తెలియని వ్యక్తులు వైరల్ చేసినట్లు ఎం.పి అభిమాని అయిన కొనతాలపల్లి వెంకటేశ్వ రరావు తండ్రి కె. రామయ్య, అనంతపురం టూటౌన్ పోలీసు స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 4వ తేదీన క్రైంనంబర్ 18/022, సెక్షన్ 67 ఏ 66 ఈ ఆఫ్ ఐ టి సెక్షన్ 292, 509 ఆఫ్ ఐపిసి కేసు నమోదుచేశామని అనం తపురం జిల్లా ఎస్పీ ఫకీరప్ప తెలిపారు. బుధవారం ఆయన మీడియా తో మాట్లాడారు. ఇంత వరకు లభిం చిన సమాచారం మేరకు సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోమొట్ట మొదటిగా ఐటీడీపీ అఫీషి యల్ అనే వాట్సాప్ గ్రూపులో ఈనెల 4వ తేదీ మధ్యరాత్రి 02:07 ఏయం గంటలకు 447443703968 నంబర్ నుండి తొలిగా సదరు వీడియోనుపోస్ట్ చేసినట్లు తేలింది. ఈ వీడి యో పోస్ట్ చేసే కొన్ని క్షణాల ముందు ఐ టి డి పి అఫీషియల్ అనే వాట్సా ప్ గ్రూపులోసదరు నంబర్ అయిన 447443 703968ను యాడ్ చేయడం జరిగింది. సదరు నంబర్ యూకే (యునైటెడ్ కింగ్డమ్) వొడాఫోన్ కు సంబం ధించి నదిగా ప్రాథమికదర్యాప్తు లో వెల్లడి అయ్యింది. తదుపరి దర్యాప్తులో భాగంగా సోషల్ మీడియాలో తొలిసారిగా వీడియో ను పోస్ట్ చేసిసదరు నంబర్ ఇంట ర్నేషనల్ నంబర్ కావడం వల్ల ఆ నంబ ర్‌కు సంబం ధించిన వ్యక్తి, వివరాలు సేక రించే పనిలో దర్యాప్తు కొనసాగుతోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడి యో ఒరిజినల్ కాదు. ఒక వ్యక్తి రికార్డ్ చేసి వీడియోను ఇంకొకరికి పంపించి ఆ వ్యక్తి తన మొబైల్ లో చూస్తున్నప్పుడు, మరో వ్యక్తిఆయన మొబైల్ ఫోన్‌లోని వీడి యోను చిత్రీకరించి ఆ వీడియోను వైరల్ చేయడమైనది.ఈ వీడియో సోషల్ మీడియాలో పలు సార్లు ఫార్వర్డ్, రీ పోస్ట్ చేయడం జరిగింది.చాలాసార్లు ఈ వీడియోను ఫార్వర్డ్, రీ పోస్ట్ చేయడం వల్ల ఒరిజినల్ అనినిర్ధారించలేకపోతున్నాం. సోషల్ మీడియాలో చక్కర్ల కొడుతున్న ఈ వీడియో ఒరిజి నల్ కాదు కాబట్టి మార్ఫింగ్ లేదా ఎడిటింగ్ జరిగి ఉండొ చ్చున్న అనుమానాలు ఉన్నాయి.

క్రికెట్ ఆడుతూ కుప్పకూలిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

● ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే మృతి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : క్రికెట్ ఆడుతూ ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందాడు. ఈ ఘటన హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. గుజరాత్‌కు చెందిన తుస్సార్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. బుధవారం ఆయన స్థానికంగా ఉన్న ఆట స్థలంలో క్రికెట్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. గమనించిన తోటి ఆటగాళ్లు, స్థానికులు వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెం దాడు. గుండెపోటుతో తుస్సార్ చనిపోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

పదోన్నతుల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

● కేంద్రంలో 16 లక్షల ఖాళీలు భర్తీ చేయాలి
● ఢిల్లీలో పార్లమెంట్ సమీపంలో బీసీ సంఘాల ధర్నా
● పార్లమెంట్ ముట్టడి యత్నం, ఉద్రిక్తత
● వైసీపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ప్రదర్శన

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఉద్యోగుల పదోన్నతుల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్, పార్ల మెంట్ స్ట్రీట్ వద్ద భారీ ప్రదర్శన చేపట్టింది. వైఎస్సార్సీపీ రాజ్య సభ సభ్యులు, బీసీ ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు, సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్లమెంట్ ముట్టడికి ప్రయత్నించారు. పోలీసులు ఈ ప్రయత్నాన్ని అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ ప్రదర్శనను ఉద్దేశించి మాట్లా డిన ఆర్. కృష్ణయ్య.. పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమల య్యేలా పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో న్యాయపరంగా, రాజ్యాంగపరంగా ఎలాంటి అవరోధాలు, అడ్డంకులు లేవని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేకపోవడం, బీసీ వ్యతిరేక వైఖరిని అవలం బించడం మూలంగా ఈ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టలేదని దుయ్యబట్టారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన మండల్ కమిషన్ బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని సిఫార్సు చేసిందని ఆర్. కృష్ణయ్య గుర్తుచేశారు. ఇటీవల సుప్రీంకోర్టు సైతం ఉత్తర్‌ప్రదేశ్ కేసు విచారణ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగుల సంఖ్య రిజర్వేషన్లకు అను గుణంగా లేకపోతే పదోన్నతు ల్లోనూ రిజర్వేషన్లు అమ లుపర్చాలని తీర్పునిచ్చిం దని అన్నారు. అన్నివైపుల నుంచి బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని సిఫార్సులు, సూచనలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని మండి పడ్డారు.

కేంద్ర స్థాయి ఉద్యోగాలు మొత్తం 54 లక్షలు ఉంటే, బీసీ ఉద్యోగులు కేవలం 4.62 లక్షలు మాత్రమే ఉన్నారని, వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, బ్యాంకింగ్, రక్షణ రంగం నుంచి మొదలుకొని రాష్ట్రపతి, ప్రధానమంత్రి కార్యాలయాల వరకు బీసీలకు ప్రాతినిధ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

బీసీ ఉద్యోగులు అటెండర్లు, వాచ్‌మెన్లుగానే మిగిలిపోతూ, గెజిటెడ్ అధికారి కాకుండానే పదవీ విరమణ చేస్తున్నారని తెలిపారు. మండల్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలలో 27శాతం బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన తరువాత కూడా బీసీ ఉద్యోగుల సంఖ్య 12 శాతం దాటకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించకపోవడం వల్లనే ఇంత అన్యాయం జరుగుతోందని సూత్రీకరించారు. కేంద్రంలోని 72 ప్రభుత్వ శాఖలు, 245 ప్రభుత్వ రంగ సంస్థల్లో కలిపి మొత్తం 16 లక్షలు ఖాళీలున్నాయని, ఒక్క రైల్వే శాఖలోనే 3.53 లక్షల ఉద్యోగాలు, బ్యాంకింగ్ రంగంలో 1.30 లక్షల ఉద్యోగాలు, రక్షణ రంగ సంస్థలలో 4.3 లక్షల ఉద్యోగాల ఖాళీలున్నాయని తెలిపారు. వీటిని భర్తీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రిని కోరారు. ఈ భారీ ప్రదర్శనకు ఆర్. కృష్ణయ్యతో పాటు బీసీ సంక్షేమ సంఘం నేతలు గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ నేతృత్వం వహించారు.

రాఖీ పండుగ నేడా..? రేపా?

● సందిగ్ధంలో జనం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : శ్రావణమాసంలో వచ్చే రాఖీ పండగ ఎప్పుడన్నది తేల్చుకోలేక జనం సతమతమవుతున్నారు. ఈ ఏడాది రక్షా బంధన్‌కు సంబంధించి పండగ ఎప్పుడా..? అని అందరిలోనూ సందేహం నెలకొని ఉంది. కొందరు బుధవారం రాఖీపౌర్ణమి జరుపుకుంటుంటే మరి కొందరు శుక్రవారం నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో తమ సోదరితో రాఖీని ఎప్పుడు కట్టించుకోవాలో తెలియక అయోమయంలో పడ్డారు. అయితే పంచాంగం ప్రకారం చూసుకుంటే పౌర్ణమి గడియలు ఆగస్టు 11న (నేడు) ఉద యం 10.37 నుంచి ప్రారంభమై 12తేదీ ఉదయం 7. 05 వరకు ఉన్నాయి. చరిత్ర ప్రకారం రక్షా బంధన్ రోజు భద్రకాలానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని వేద పండితులు చెబుతున్నారు. భద్రకాలంలో రాఖీ కట్టించుకోవడం అశుభమం టున్నారు. రాఖీ కట్టేందుకు, కట్టించుకునేందుకు శుభ ముహూర్తం ఉండాలని అందరూ భావిస్తారు. అయితే ఈ శుభ ముహూర్తం ఆగస్టు 11 రాత్రి 8.52 నుంచి 9.12 వరకు ఉంది. అయితే ఈ సమయం మధ్యలో సోదరిమణులు తమ సోదరులకు రాఖీ కట్టవచ్చని పండితులు చెబుతున్నారు. ఆగస్టు 12 తేదీ శుక్రవారం కూడా పూర్ణిమ తిథి ఉండడంతో ఆరోజు ఎప్పుడైనా రాఖీ కట్టవచ్చని జ్యోతిష్య నిపుణులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాఖీ పండుగను శుక్రవారం జరుపుకుంటే ఎలాంటి అభ్యంతరాలు ఉండవని చెబుతున్నారు.

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు (పత్రికా ప్రకటన)

వికారాబాద్ సర్కిల్‌లో వికారాబాద్ డివిజన్ యొక్క మర్పల్లి మండలంలో కల్కొడ గ్రామం వద్ద 33/11కెవి సబ్ స్టేషన్ విత్ 33కెవి మరియు 11కెవి లైన్స్ యొక్క స్థాపన పని కొరకు టెండరు స్పెసిఫికేషన్ నెం. ఎస్‌పి నెం. 11/2022-23 ఆఫ్ సిజిఎం/ఓపి/ఆర్‌ఆర్ జోన్ కొరకు అర్హతగల కాంట్రాక్టర్ల నుండి టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. నోటిఫికేషన్, స్పెసిఫికేషన్ మరియు డిజిటల్ సర్టిఫికేట్‌కు సంబంధించి తదుపరి వివరాల కొరకు www.tender.telangana.gov.in దర్శించండి.

సం/- చీఫ్ జనరల్ మేనేజర్ ఆపరేషన్ రంగారెడ్డి జోన్, కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్

Ro No.5481-PP/CL/Advt/1/2022-23, Dt. 10.08.2022

QUANTUM BUILD-TECH LIMITED

Reg Office: 8-1-405/A/66, Dream Valley, Shaikpet, Hyderabad – 500 008
Tel: 040 23568766, 040 23568990, Website:www.quantumbuild.com
E-mail: info@quantumbuild.com CIN:L72200TG1998PLC030071

30 జూన్, 2022తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్ అలోన్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక (రూ.లక్షలలో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం
	30-06-2022 (ఆడిట్ చేయనివి)	30-06-2021 (ఆడిట్ చేయనివి)	31-03-2022 (ఆడిట్ చేసినవి)
నిర్వహణల నుండి మొత్తం ఆదాయం (నికరం)	0.00	0.00	0.04
నికర లాభం/(నష్టం) కాలానికి (పన్ను మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు ముందు#)	(9.56)	(12.63)	(50.94)
నికర లాభం/(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత #)	(9.56)	(12.63)	(50.94)
నికర లాభం/(నష్టం) కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత#)	(9.56)	(12.63)	(50.94)
మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలానికి (పన్ను తరువాత) లాభం / (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది)	(9.56)	(12.63)	(50.94)
ఈక్విటీ వాటా మూలధనం	2506.56	2506.56	2506.56
రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్ చేసిన ఆస్తి అప్పుల పట్టీలో చూపిన విధంగా రీ వాల్యుయేషన్ రిజర్వులు మినహా)	0.00	0.00	(2139.27)
ప్రతి వాటాకు ఆర్జనలు (ఒక్కొక్కటి రూ. 10/-) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు)			
1. బేసిక్	(0.04)	(0.05)	(0.20)
2. డైల్యూటెడ్	(0.04)	(0.05)	(0.20)

గమనిక:
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన 30 జూన్, 2022తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా సారాంశం పైన ఇవ్వబడినది.
30 జూన్, 2022తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా బిఎస్ఇ వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.quantumbuild.com) పై అందుబాటులో ఉన్నవి.

By Order of the Board
For Quantum Build-Tech Limited
Sd/-
G.Satyanarayana
Managing Director
DIN No.02051710

Place : Hyderabad
Date : 10-08-2022

పెంచిన వేతనాలు చెల్లించండి

● రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదు
● గాంధీ ఆస్పత్రి శానిటేషన్ ఏజెన్సీపై కార్మికుల ఆగ్రహం ● వేతనాల కోసం ఆస్పత్రిలో ధర్నా

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గాంధీ ఆసుపత్రి శానిటేషన్, పేషెంట్‌కేర్, సెక్యూరిటీ విభాగాల కార్మికులు ధర్నా నిర్వమించారు. అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో 60ని తీసుకువచ్చిందని, కార్మికులకు రూ.15600 వేతనం చెల్లించాలని టెండర్ షెడ్యూల్లో పేర్కొన్నా రెండు నెలలుగా అందడం లేదని కార్మికులు ఆరోపించారు. రెండు నెలల కిందట గాంధీ ఆసుపత్రి శానిటేషన్ కాంట్రాక్టును దక్కించుకున్న ఏజెన్సీ జీవో ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని ఏఐటీయూసీ నేతలు ఎండీ. యూసుఫ్, ఎం. నర్సింహ్మా ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు తక్కువ జీతాలను చెల్లిస్తున్నారని, అదికూడా సక్రమంగా చెల్లించడం లేదని ఆరోపించారు. కొత్తగా గాంధీ ఆసుపత్రి లో శానిటేషన్ కాంట్రాక్టును దక్కించుకున్న సంస్థ రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు.

వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు, సమస్యల పరిష్కారానికి కృషి

● వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి హామీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసేలా కృషి చేస్తానని, సీఎం కేసీఆర్‌తో పాటు సబంధిత శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లుతానని రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ కె. వాసు దేవరెడ్డి తెలిపారు. తెలంగాణ అంధుల నిరుద్యోగ సంఘం అధ్యక్షుడు మహేం దర్ ఆధ్వర్యంలో బుధవారం మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమ భవన్‌లో చైర్మన్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీతో పాటు, అంధ వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్‌కు వివరించగా.. వీలైనంత తొందరగా ఒక ప్రత్యేకసమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

GAYATRI PROJECTS LIMITED

CIN: L99999TG1989PLC057289
Regd. Office: B1, TSR Towers, 6-3-1090, Raj Bhavan Road, Somajiguda, Hyderabad-500082

30 జూన్, 2022తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూ. లక్షలలో)

వివరాలు	స్టాండ్ అలోన్			కన్సాలిడేటెడ్		
	ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం
	30.06.2022 (ఆడిట్ చేయనివి)	30.06.2021 (ఆడిట్ చేయనివి)	31.03.2022 (ఆడిట్ చేసినవి)	30.06.2022 (ఆడిట్ చేయనివి)	30.06.2021 (ఆడిట్ చేయనివి)	31.03.2022 (ఆడిట్ చేసినవి)
కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం)	28,256.19	89,708.74	3,10,233.68	28,256.19	89,708.74	3,10,233.68
నికర లాభం / (నష్టం) కాలానికి (పన్ను మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(39,180.79)	2,301.54	(78,836.67)	(39,183.60)	2,271.93	(80,150.58)
నికర లాభం / (నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు తరువాత)	(39,180.79)	2,301.54	(92,887.72)	(39,189.60)	2,251.86	(96,080.03)
నికర లాభం / (నష్టం) కాలానికి పన్నుకు తరువాత (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు తరువాత)	(39,180.79)	2,340.71	(92,629.16)	(39,189.60)	2,291.03	(95,821.47)
మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలానికి లాభం / (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి యున్నది)	(39,321.28)	2,455.78	(92,444.17)	(39,188.01)	2,288.37	(95,815.10)
ఈక్విటీ వాటా మూలధనం	3,743.97	3,743.97	3,743.97	3,743.97	3,743.97	3,743.97
రిజర్వులు ఈక్విటీ (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) ముందు సంవత్సరం యొక్క ఆడిట్ చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపబడిన విధంగా			3,857.28			(4,231.64)
ప్రతి వాటా ఆర్జనలు (₹.2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు) -బేసిక్ & డైల్యూటెడ్	(20.93)	1.25	(49.48)	(20.93)	1.22	(51.19)

సూచనలు : పైన తెలిపినవి సెబీ (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు పరచిన 30 జూన్, 2022 తో ముగిసిన మూడు నెలలు కొరకు ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సవివర నమూనా యొక్క సారాంశం. 30 జూన్, 2022 తో ముగిసిన మూడు నెలలు కొరకు ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా యొక్క సారాంశం. 30 జూన్, 2022 తో ముగిసిన మూడు నెలలు కొరకు ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్‌లు (www.nse-india.com / www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.in పై లభించును.

By Order of the Board
For Gayatri Projects Limited
Sd/- (T.Indira Reddy)
Chairperson
DIN : 00009906

Place: Hyderabad
Date :10th August, 2022

నా ఫోన్ ఇస్తా... ఎవరితో దర్యాప్తు చేయించినా సిద్ధం

● నన్ను దెబ్బతీయాలని చూస్తే జాతి క్షమించదు ● అనంతపురం ఎస్పీ మీడియా సమావేశం అనంతరం ఢిల్లీలో వైఎస్సార్సీపీ ఎంపీ గోరంట్ల మాధవ్

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: నకిలీ వీడియోను సృష్టించి తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించినవారిపై పరువు నష్టం దావాతో పాటు చట్టబద్ధంగా అన్ని రకాల చర్యలు చేపడతానని హిందూపురం ఎంపీ (వైఎస్సార్సీపీ) గోరంట్ల మాధవ్ అన్నారు. బుధవారం ఢిల్లీలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన ఆయన, అనంతపురం జిల్లా ఎస్పీ ఫకీరప్ప మీడియా సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం వైరల్ వీడియో నిజమైనది కాదని తేలిపోయిం దన్నారు. ఇంకా ఎవరికైనా అనుమానాలుంటే ఎలాంటి దర్యాప్తుకైనా సిద్ధమని తెలిపారు. తన ఫోన్ కూడా ఇస్తానని, చంద్రభాబు నాయుడే స్వయంగా ఎవరితోనైనా దర్యాప్తు జరిపించుకోవచ్చునని సవాల్ విసిరారు. ఇంకా కావాలంటే వారి ఇంటికొచ్చి మరీ చూపించేందుకు సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు. ఏమీలేని వీడియోను పట్టుకుని కొందరు కంకణం కట్టుకుని ప్రజలను నమ్మించాలన్న ప్రయత్నం చేశారని, వారిని జాతి క్షమించదని వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేశ్‌తో పాటు మరికొందరు తెలుగుదేశం పార్టీ నేతలు, కొన్ని మీడియా సంస్థల అధినేతలు కలిసి తననపై కుట్రపూరితంగా వ్యవహరించారని తీవ్ర పదజాలంతో దూషించారు. చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వ్యతిరేకి అని మండిపడ్డారు. వన జాక్షినికొట్టిన చింతమనేనిపై చంద్రబాబు ఎందుకు చర్యలు చేపట్టలేదో చెప్పాలన్నారు.

ఒకవేళ ఆ వీడియో నకిలీదే అనుకుంటే, నకిలీ వీడియో సృష్టికర్తలు వైఎస్సార్సీపీలో గోరంట్ల మాధవ్‌ను మాత్రమే ఎందుకు టార్గెట్ చేశారని ప్రశ్నించగా.. ఈ ప్రశ్న చంద్రబాబు నాయుడు, లోకేశ్‌లను అడగాలని బదులిచ్చారు. ఎందుకు తన వెంట పడుతున్నారో తనకు అర్థం కావడం లేదని అన్నారు. నకిలీ వీడియో ద్వారా తనను దెబ్బకొట్టాలని చూశారని, కానీ తాను మానసికంగా, శారీరకంగా ధృడమైన వ్యక్తినని, ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా బెదిరేది లేదని మాధవ్ వ్యాఖ్యానించారు. తనను ఇంతగా అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నించినవారికి ప్రజలు చెప్పులతో సమాధానం చెబుతారని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం

● మరో ముగ్గురి పరిస్థితి విషమం ● మృతుల్లో రెండు నెలల పాప
● మృతుల్లో ఒకరు మహారాష్ట్ర, మిగిలినవారు హైదరాబాద్ వాసులు